క్లుప్తంగా

నడవలేని ఓటర్ల కోసం వీల్‌చైర్లు

హిరమండలం: ఆరోగ్య సమస్యలతో పోలింగ్ కేంద్రానికి నడవలేని ఓటర్ల సౌకర్యార్థం వీల్ చైర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి బుధవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయానికి 26 వీల్‌చైర్లు వచ్చాయన్నారు. మండలంలో 44 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఆయా పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారి సంఖ్య మేరకు వీల్‌చైర్లను సద్దుబాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్దకు పంపించడం జరుగుతుందన్నారు.

98 శాతం పోలింగ్ నమోదు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో బుధవారంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ముగిశాయి. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉద్యోగులు వినియోగించుకున్నారు. 98 శాతం ఓట్లు నమోదయ్యాయి. బుధవారం నియోజకవర్గంలోని మూడు పోలింగ్ బూత్‌లలో 185 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్‌వర్లు, మాజీ సైనికులు, ఇతరులు పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,590 మందికి 2,548 మంది ఓటు వేసినట్లు ఆర్వో మండల అప్పారావు తెలిపారు.

100 మద్యం సీసాలు స్వాధీనం


పొందూరు: పట్టుకున్న మద్యం సీసాలను చూపుతున్న ఎస్ఈబీ ఎస్ఐ రామకృష్ణ

పొందూరు: పొందూరు మండలంలో 50, కొత్తూరు మండలంలో 50 మద్యం సీసాలను పోసులు స్వాధీనం చేసుకున్నారు. పొందూరు మండలంలోని లైదాం సమీపంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ ఈ.రామకృష్ణ బుధవారం చేపట్టిన తనిఖీల్లో 50 అక్రమ మద్యం సీసాలను పట్టుకున్నారు. లైదాం గ్రామానికి చెందిన దేవరపల్లి రామకృష్ణ మద్యం సీసాలు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీలో ఎస్ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరులో..


కొత్తూరు: మద్యం బాటిళ్లను చూపిస్తున్న పోలీసులు

కొత్తూరు: కొత్తూరు సెబ్ స్టేషన్ సీఐ జయరామ రెడ్డి బుధవారం పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. కొత్తూరు నుంచి కర్లెమ్మ వైపు వెళ్తున్న మార్గం మధ్యలో సీతంపేట మండలం పుట్టిగాం గ్రామానికి చెందిన వూయక రవి 50 మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడినట్లు సీఐ చెప్పారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. తనిఖీల్లో స్థానిక సెబ్ స్టేషన్ ఎస్ఐ శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మాక్ పోలింగ్


మాక్ పోలింగ్‌లో విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: బలగ హడ్కో కాలనీ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.ఉగ్రసేన, బాల కథా నిలయం అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ సభ్యుడు బోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈవీఎం నమూనా, పీఓ, ఏపీఓ, ఓపీఓ, పోలింగ్ ఏజెంట్లు, ఓటరు చూపుడు వేలిపై చుక్క పెట్టే విధానం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులు ఓటర్ల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సహాయ సిబ్బంది కె.అనిత, విద్యార్థులు కె.నందిని, బి.లత, రమ్య, డి.మేఘన, కె.నంద కిషోర్, హర్షవర్ధన్, యామిని, నవ్యశ్రీ పాల్గొన్నారు.


పాతపట్నం: హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు


బూర్జ: ఉప్పినివలసలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు హారతి ఇస్తున్న మహిళ


సరుబుజ్జిలి: పురుషోత్తపురం పంచాయతీలోని సీతారామ్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, తమ్మినేని చిరంజీవినాగ్

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ప్రచార పర్వం

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. బుధవారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. – సాక్షి నెట్‌వర్క్


పాతపట్నం: డ్రమ్ కొడుతున్న రెడ్డి శాంతి, ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న పేరాడ భార్గవి


పొందూరు: పొందూరు రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న తమ్మినేని సీతారాం


హిరమండలం: హిరమండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


బూర్జ: ఉప్పినివలసలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామస్తులు


బూర్జ: జంగాలపేటలో రోడ్ షో నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


కొత్తూరు: కౌశల్యాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ


కొత్తూరు: కొత్తూరులో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆమదాలవలస రూరల్: బెలమాంలో ప్రచారం చేస్తున్న మండల నాయకులు


పాతపట్నం: భ్యారీ ర్యాలీతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పేడాడ భార్గవి


ఎల్.ఎన్.పేట: యంబరాంలో మేం సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పునుమజ్జి విష్ణుమూర్తి


పొందూరు: పొందూరు రోడ్‌షోలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


పాతపట్నం: కొరసవాడలో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ తాతయ్య


కొత్తూరు: చీపురుపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ


హిరమండలం: హిరమండలంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు


హిరండలం: ప్రచారం నిర్వహిస్తున్న ఎమెల్యే రెడ్డి శాంతి


కొత్తూరు: గూనభద్రలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను పంపిణీ చేస్తున్న గూనభద్ర సర్పంచ్ కె.వైకుంఠరావు


కొత్తూరు: మెట్టూరు బిట్-2లో మేనిఫేస్టోను అందజేస్తున్న మెట్టూరు బిట్-2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు

న్యాయవాదులకు అండగా సీఎం జగన్

- కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి కృషి
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని న్యాయవాదులను అభ్యర్థించిన స్పీకర్ తమ్మినేని సీతారాం


మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: న్యాయవాదులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోషియేషన్ సభ్యులను బుధవారం కలిశారు. ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా తనను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గతంలో తాను ఆమదాలవలస నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన రోజుల్లో పట్టణంలో కోర్టు ఏర్పాటుకు కృషి చేశానని గుర్తు చేశారు. అప్పట్లో నిర్మించిన భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. న్యాయస్థానంలో ఉన్న పలు సమస్యలను, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమయ్యే పలు అంశాలను తమ్మినేని దృష్టికి న్యాయవాదులు తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్, జె. కె.వెంకు బాబు, బొడ్డేపల్లి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం


క్రీడాకారులతో బూర్లె శ్రీనివాసరావు

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్-1 ఆర్ఆర్ కాలనీలో క్రికెట్ టోర్నమెంట్ (టిస్ట్)ను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న ఆలోచనతో ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలోనూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహించినట్లు చెప్పారు. క్రీడాకారులకు వైఎస్సార్‌సీపీ మేనిఫేస్టోను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th september, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of candidate : SHANTHI REDDY 1578/8-179, SHANTI NAGAR, PATHAPATNAM, PATHAPATNAM, SRIKAKULAM, ANDHRA PRADESH, 532213

Name of Political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)
(Independent candidates should write "Independent" here)

Name of Election : ANDHRA PRADESH ASSEMBLY ELECTION 2024

Name of Constituency : 04, PATHAPATNAM CONSTITUENCY

I SHANTHI REDDY (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT, TEKKALI, SRIKAKULAM DISTRICT, ANDHRA PRADESH	FIR NO.64/2024 31-03-2024	PENDING	188 IPC, ALLEGATION OF THE ELECTION CAMPAIGN WITHOUT PERMISSION FROM RETURNING OFFICER, PATHAPATNAM
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of. offence(s) & punishment imposed	Maximum Punishment imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituency.

Sd/- SHANTHI REDDY,
PATHAPATNAM